## రోగుల సహాయకుల ఆకలి తీరుస్తూ..



బసవతారకం ఆసుపత్రి వద్ద రోగుల సహాయకులకు ఆహార పొట్లాలు అంజేస్తున్న ఎన్.శేషుకుమారి

అమీర్‌పేట్, సెప్టెంబర్ 2 : దూర ప్రాంతాల నుంచి బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన వారు, వారి సహాయకులు రెండు రోజులుగా వర్షాలకు రోడ్లపైనే ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన ఆహారం లేక పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకున్న అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి సోమవారం మధ్యాహ్నం పార్టీ శ్రేణులతో కలిసి 500లకు పైగా ఆహార పొట్లాలను క్యాన్సర్ ఆసుపత్రి చుట్టుపక్కల రోడ్లపై ఉన్న వారికి పంపిణీ చేశారు. సోమవారం ఎన్.శేషుకుమారి జన్మదినం కూడా కావడంతో పార్టీ శ్రేణు లు అక్కడ ఉన్న వారి ఆకలి తీర్చారు. బీఆర్ఎస్ నాయకులు కూతురు నర్సింహ, లక్ష్మీబాసా, కట్టా బలరామ్, సర్దార్ అమిత్‌సింగ్, రాజేశ్వరి తదితరులున్నారు.

## వర్షాభావ ప్రాంతాల పరిశీలన



లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్న కోట నీలిమ

బేగంపేట్/ అమీర్‌పేట్, సెప్టెంబర్ 2: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సనత్‌నగర్ నియోజకవర్గంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచి బురద మయంగా మారింది. సోమవారం కాంగ్రెస్ పార్టీ సనత్‌నరగ్ ఇన్‌చార్జి, ఏఐసీసీ సభ్యురాలు కోట నీలిమ బేగంపేట్, అమీర్‌పేట్ ప్రాంతాల్లో పర్యటించి వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమ్యలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి కష్టాలను పరిశీలించారు. వర్షాభావ ప్రభావిత ప్రాంతాలైన దాసారం బస్తీ, అల్లావుద్దీన్ కోటి బస్తీలలో పర్యటించి అక్కడ గుడిసెల్లో నివస్తు ఇబ్బందులు పడుతున్న వారికి ఆహారం, బట్టలు అందజేశారు. విపత్తులో నష్టపోయిన వారికి సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

**ఆహార పొట్లాలు పంపిణీ..**

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గుడిసెవాసులు తడిసి ముద్దవుతున్నారు. ఈ మేరకు సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ నేతృత్వంలో సనత్‌నగర్ డివిజన్ దాసారం బస్తీలో గుడిసెల్లో ప్రభావిత కుటుంబాలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ శ్రేణులు బాధితులకు అండగా ఉంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని నీలిమ అన్నారు.

# విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

**● ఎమ్మెల్యే పద్మారావు గౌడ్**



అశోక్‌నగర్‌లో చెట్టు కూలిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తదితరులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 2: విపత్కర సందర్భాల్లో ప్రజలకు అండగా నిలుస్తామని, అధికార యంత్రాంగంతో పాటు తమ పార్టీ ప్రజా ప్రతినిధులు సైతం అప్రమత్తంగా ఉండాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నాలా పరీవాహక బస్తీల్లో పర్యటించారు. కూలిన చెట్లను తొలగించే పనులను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్లు, అధికారులతో కలిసి సీతాఫల్ మండి లోని తమ క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్లు శైలజ, హేమ, సునీత , ప్రసన్న లక్ష్మి , ఈఈ ఆశాలత, మారేడుపల్లి తాసీల్దార్ భూపతిగౌడ్, డీఈ వెంకటేశ్వర్, స్వర్ణలత, శ్రీనివాస్, ఎస్ఐ గంగాధర్, వైద్యాధికారి డాక్టర్ సక్కుబాయితో పాటు వివిధ విభాగాల అధికారులు, బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్‌గౌడ్, నాయకులు రాసాసుందర్, నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**దశాబ్ద కాలంగా చేపట్టిన చర్యలు ఫలించాయి..**

దశాబ్ద కాలంగా తాము చేపట్టిన చర్యలు ఫలించి సికింద్రాబాద్ పరిధిలో వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తలేదని వివరించారు. గతంలో చిన్నపాటి వర్షాలకు కూడా లాలాపేట, మహమ్మద్ గూడా, షాబాజ్ గుడా, భవానీ నగర్, అన్నానగర్ ప్రాంతాల్లో దారుణ పరిస్థితులు చోటు చేసుకొనేవని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పదేండ్ల కాలంలో లాలపేట్ వద్ద రూ.4 కో ట్లతో కొత్త కల్వర్టు, ఫైడే మార్కెట్, ఎల్. నారాయణనగర్ ప్రాంతాల్లో రూ.2.5 కోట్ల ఖర్చుతో కల్వర్టులు నిర్మించామని దీంతో భారీ వర్షాలు కురిసినా ఏ ఇబ్బందులు ఎదురుకాకుండా ఉందని తెలిపారు. అయినప్పటికీ కార్పొరేటర్లు, అధికారులు సమన్వయం ఏర్పరుచుకొని అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. సీతాఫల్ మండి లోని తమ కార్యాలయం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని, విపత్కర సందర్భాల్లో ప్రజలను ఆదుకోనేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అత్యవసర సందర్భాల్లో వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసేందుకు సొంత నిధులను అందించేందుకు సిద్ధమని తెలిపారు. వివిధ డివిజన్ల కార్పొరేటర్లు మాట్లాడుతూ.. విద్యుత్ విభాగం ద్వారా సమస్యల పరిష్కారంలో జాప్యంపై ఫిర్యాదు చేశారు. అదే విధంగా చెట్లు కూలిన వెంటనే అధికారుల స్పందన లోపించిందని ఫిర్యాదు చేశారు. వెంటనే ఆయా విభాగాల ఉన్నతాధికారులను పద్మారావుగౌడ్ ఫోన్‌లో సంప్రదించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించని పక్షంలో తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



చిలుకలగూడలో నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

**సాఫీగా నాలా ప్రవాహం ...**

శ్రీనివాస్‌నగర్ ఫైడే మార్కెట్ వద్ద నాలా పరిస్థితిని పద్మారావు గౌడ్ పరిశీలించారు. వరద నీరు సాఫీగా సాగేలా ఏర్పాట్లు జరపాలని, గతంలో కేవలం ఏడాదికోసారి మాత్రమే పుడిక తొలగించే పద్ధతిని మార్చినందుకు అధికారులు ఎప్పటికప్పుడూ పూడిక తీసివేతను చేపట్టాలని ఆదేశించారు. అశోక్ నగర్‌లో పెద్ద చెట్టు కూలిన ప్రదేశాన్ని పరిశీలించి, తొలగింపు పనులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. చిలకలగూడ కట్ట మైసమ్మ దేవాలయం ఎదురుగా నాలా ప్రహరీ నిర్మాణానికి రూ.54 లక్షలు మంజూరు చేయించి నప్పటికీ పనులను ప్రారంభించక పోవడంపై అధికారులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. వెంటనే పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**● సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్**



బేగంపేట్ సెప్టెంబర్ 2: మరో రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నట్టు ఆయన తెలిపారు. అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎక్కడ కూడా నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మ్యాన్‌హోల్స్ మూసి ఉంచే విధంగా చూడాలని చెప్పారు. నాలా పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వర్షాలతో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉ న్నందున చెత్తకుప్పలు, ఇతర వ్యర్థాలను పూర్తి స్థాయిలో తొలగించేలా చూడాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలు వ్యాధుల బారిన పడకుంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. చెట్ల కొమ్మలు విరిగి పోవడం, విద్యుత్ వైర్లు తెగి పడటం లాంటి సమస్యలుంటే జీహెచ్‌ఎంసీలోని 040 21111111కి కాల్ చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డివిజన్లలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా ఆయన పార్టీ శ్రేణులను ఆదేశించారు.

## అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిశీలన



శ్రీనివాస్‌నగర్ ఫైడే మార్కెట్‌లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ తదితరులు


సికింద్రాబాద్, సెప్టెంబర్ 2: శ్రీనివాస్‌నగర్, ఫైడే మార్కెట్ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను డాక్టర్ల విన్నపం మేరకు సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ పరిశీలించారు. హెల్త్ సెంటర్ శిథిలావస్థలో ఉన్నందున ఇబ్బందిగా మారిందని డాక్టర్లు వివరించారు. ప్రస్తుతానికి మహ్మద్ గూడలోని రెడ్ క్రాస్ హాస్పిటల్‌కు షిఫ్ట్ చేయండని డాక్టర్లకు హేమ సూచించారు. హెల్త్ సెంటర్ హాల్‌కు మరమ్మతులు చెయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సక్కు బాయి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లాస్య తదితరులు పాల్గొన్నారు

**సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన..**

అలాగే మైలార్‌గడ్డ ప్రాంతంలో జరుగుతున్న సీసీరోడ్ నిర్మాణ పనులను కార్పొరేటర్ హేమ పరిశీలించారు. వినాయక చవితి సందర్భంగా గణేశ్ ఆగమన్ ఉంటుందని అన్నారు. వచ్చే గణేశ్‌లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరాటే రాజు, రాజాసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 2: మన సనాతన ధర్మంలోని సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే రామకృష్ణ అన్నారు. సోమవారం సోమపతి (పోలాల) అమావాస్య సందర్భంగా ఐదవ వార్డు కాకాగూడ లోని హనుమాన్ ఆలయం, ఆరవ వార్డు పరిధిలోని కట్ట మైసమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సనాతన హిందూ ధర్మం ఎంతో గొప్పదని , మన ఆలయాలు నిత్యం కొన్ని లక్షల మంది కడుపు నింపుతున్నాయని అన్నారు. ఈ రోజు వ్యవసాయ కుటుంబాలకు పెద్ద పండగ అని రైతుకు వెన్ను దన్నుగా నిలిచే బసవన్నలను పూజించే పండుగనే నేటి పొలాల అమావాస్య అని తెలిపారు. అమావాస్య సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీఎన్ శ్రీనివాస్, భిక్షపతి, శంకర్, ఆలయ పూజారులు, భక్తులు ఎం. కృష్ణ, ఎం. ఉపేందర్, మహేశ్, శ్రీనివాస్, బాలకృష్ణ, పరశురాం తదితరులు పాల్గొన్నారు.



కాకాగూడలోని హనుమాన్ ఆలయంలో బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే రామకృష్ణను సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

## నల్లపోచమ్మ ఆలయంలో అన్నదానం



ఒకటో వార్డు బాపూజీ నగర్ శ్రీదేవి నల్ల పోచమ్మ దేవాలయంలో సోమవారం అమవాస్య సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, ప్రకాశ్ భాటియా, అజిత్ ప్రేమ్, రామారావు, నరసింహ, నరేందర్, శ్రీకాంత్, క్రాంతి, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

– బొల్లారం,సెప్టెంబర్ 2

## ఉజ్జయిని మహంకాళి ఆలయంలో రుద్రహోమం



ఆలయంలో నిర్వహించిన రుద్ర హోమం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

బేగంపేట్ సెప్టెంబర్ 2: అమావాస్యను పురస్కరించుకొని సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయంలో సోమవారం రుద్రహోమం నిర్వహించారు. ఈ హోమంలో ఆలయ ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు. లోక కల్యాణార్థంగా ప్రతి అమావాస్యకు ఆలయంలో రుద్ర హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హోమం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## కట్టమైసమ్మ దేవాలయంలో అమావాస్య పూజలు



బోయిన్‌పల్లిలోని కట్టమైసమ్మ దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేశ్ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాజుల క్రాంతి, సాయి, సత్యనారాయణ, వెంకటాచారి, వరప్రసాద్ పాల్గొన్నారు.

– బొల్లారం

## ఎడతెరిపివ్వని వాన..

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 2 : రెండురోజులుగా కురుస్తున్న వానతో తార్నాక, బౌద్ధనగర్ డివిజన్లలో జనజీవనం స్తంభించిపోయింది. ఉదయం కొద్ది సేపు వర్షం తెరిపి ఇచ్చినప్పటికీ మళ్లీ మధ్యాహ్నం ప్రారంభమైంది. దీంతో అందరూ ఇండ్లకే పరిమితమయ్యారు. విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు సైతం ప్రభుత్వం ముందుగానే సెలువులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జీహెచ్‌ఎంసీ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.

### మహిళ మృతి

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 2: మహిళ మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నంబర్ 10 లో టిక్కెట్ బుకింగ్ ఆఫీసు సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. మృతురాలి వయస్సు 40– 45 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### మహిళ అదృశ్యం



రెంటపల్లి సరస్వతి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 2 : షాపింగ్ కోసమని బంధువుల ఇంటికి వెళ్లిన ఓ మహిళ కనిపించకుండా పోయింది. ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఎఎస్సై శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం...ఇందినగర్‌కాలనీలోని ఎంసీహెచ్ కార్వర్టర్స్‌లో నివాసం ఉండే రెంటపల్లి సరస్వతి (50)కు భర్త ప్రభాకర్ రావు, కొడుకు తరుణ్, కుమార్తె లావణ్య ఉన్నారు. సరస్వతి సోమాజిగూడలోని ఓ ప్రైవేట్ దవాఖానలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఆదివారం ఖైరతాబాద్ డబుల్ బెడ్రూం గృహంలోని బంధువుల ఇంటికి వెళ్లి అక్కడి నుంచి షాపింగ్‌కు వెళ్లి వస్తానని కుమార్తెకు చెప్పి బయలుదేరింది. కొడుకు తరుణ్ బంధువుల ఇంటికి ఫోన్ చేసి తన తల్లి గురించి ఆరాతీయగా, ఆమె రాలేదని చెప్పారు. ఆమె ఫోన్ కూడా ఇంటి వద్దే పెట్టి వెళ్లడంతో ఎలాంటి సమాచారం దొరకలేదు. దీంతో భర్త ప్రభాకర్ రావు ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సహాయక చర్యల్లో జీహెచ్‌ఎంసీ, బోర్డు సిబ్బంది



మోండా డివిజన్ నాలాబజార్‌లో వర్షం నీరు సాఫీగా వెళ్లే విధంగా చెత్తను తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 2: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కంటోన్మెంట్ లోని పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక వైపు చెట్లు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొంది. మరో వైపు వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తుండడంతో...రోడ్లపై వర్షం నీరు నిలిచి పోవడంతో స్థానికులు రాకపోకలకు ఇక్కట్లు పడుతున్నారు. కంటోన్మెంట్ ఐదవ వార్డు సాయినగర్ కాలనీలో ఈదురు గాలులతో కూడిన వర్షానికి చెట్టు కూలి విద్యుత్ తీగలపై పడడంతో స్థానికులు ప్రముఖ సామాజిక వేత్త తేలుకుంట సతీశ్‌గుప్త దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ ఏడీ విజయ్, బోర్డు శానిటేషన్ సూపరింటెండెంట్ మహేందర్‌లకు సమస్యను వివరించారు. వెంటనే సంబంధిత అధికారులు భారీ క్రేన్ సహాయంతో చెట్లను తొలగించి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు బోర్డు, విద్యుత్ అధికారులు, సిబ్బందితో పాటు సామాజిక వేత్త సతీశ్‌గుప్తకు కృతజ్ఞతలు తెలిపారు.




సాయినగర్‌కాలనీలో క్రేన్‌తో చెట్ల కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది, పరిశీలిస్తున్న సామాజిక వేత్త సతీశ్‌గుప్త

**నాలా బజార్‌లో..**

మోండా డివిజన్ నాలా బజార్‌లో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక సోమవారం జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నాలాబజార్ పరీవాహక ప్రాంతాల్లో వర్షం నీరు రోడ్లపై నిలిచిపోవడంతో స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. దీంతో స్పందించిన ఆమె వెంటనే జీహెచ్‌ఎంసీ సిబ్బందితో నాలాలోకి వర్షం నీరు సాఫీగా వెళ్లే విధంగా చెత్తా, చెదారాన్ని తొలగించి శుభ్రంచేయించారు. మరో మూడు రోజులు వర్షాలు ఉన్నట్లు తెలపడంతో స్థానికులు అత్యవసరం అయితే తప్పా ఇండ్లనుంచి బయటకు రావద్దని కార్పొరేటర్ బస్తీ వాసులకు సూచించారు.

# రైల్వే కార్మికులకు అండగా..సొసైటీ



రైల్వే ఉద్యోగి సాల్మాన్ రాజు కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న సొసైటీ అధ్యక్షుడు చిలుకు స్వామి తదితరులు

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 2: రైల్వే కార్మికులకు దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అండగా ఉంటుందని సొసైటీ అధ్యక్షుడు చిలుకు స్వామి తెలిపారు. సొసైటీ సభ్యుడిగా ఉండి మృతి చెందిన సాల్మాన్‌రాజు కుటుంబ సభ్యులకు మ్యూచువల్ బెనిఫిట్ ఫండ్ ( ఎంబీఎఫ్) సస్పెండ్ అమౌంట్ (రూ. 4,21,461) చెక్కును సోమవారం కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు చిలుకు స్వామి అందజేశారు. గతంలో సాల్మాన్‌రాజు క్రెడిట్ సొసైటీలో జనరల్‌లోన్, స్పెషల్‌లోన్, మ్యారేజ్ లోన్‌లతో కలిసి మొత్తం రూ. 8,53,447 నగదును తీసుకోవడం జరిగిందని తెలిపారు. అట్టి మొత్తం నగదును మాఫీ చేసినట్లు అధ్యక్షుడు చిలుకు స్వామి వెల్లడించారు. లోన్లను మాఫీ చేయడంతో పాటు మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 4,21,461 చెక్కును అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. రైల్వే కార్మికులందరికీ తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ఆర్. రాంమోహన్, సెక్రటరీ రవిశంకర్, ఎంబీఎఫ్ సెక్షన్ ఇన్‌చార్జి విజయలక్ష్మి, చక్రధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### 12 వేల మందికి ఒక్కొక్కరికీ రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేత

ఎడతెరపి లేకుండా వర్షాలతో వరద ముంపునకు గురైన ప్రాంతాలలో నివాసం ఉండే దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యులకు ఆర్థిక చేయూత అందించాలని బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు సొసైటీ అధ్యక్షుడు చిలుకు స్వామి తెలిపారు. కంపల్సరీ మంత్లీ ట్రిప్టు డిపాజిట్ ( సీఎమ్‌టీడీ) నుంచి ఒక్కొక్కరికీ రూ. 30 వేలు అందిస్తామని చెప్పారు. దీంతో విజయవాడ, రాయనపాడు, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ తదదితర ప్రాంతాల్లోని 12 వేల మంది రైల్వే కార్మికులతోపాటు సొసైటీ సభ్యులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వెల్లడించారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client, Mr.Amit Jain,this notice is hereby given to the general public that my client is the owner of the property being All that the House No.10-1-182/1, (PTI No.1141000315) with a built up area of 400 Sft, admeasuring 110 Sq.Yds, on Plot No.93, in Sy.No.15, Situated at Netaji Colony, Fathenagar Village, under GHMC, Moosapet Circle, Balanagar Mandal, Medchal-Malkajgiri District,having acquired the same vide a Registered Sale Deed bearing Document No.5759 of 2022 Dated 14-12-2022 from Mrs. N.Vijaya Lakshmi, who in turn purchased the same vide Registered Sale Deed bearing document no. 18 of 1981 dated 31-12-1980 from Mrs. Arti.C. Bhimji rep by her General Power of Attorney holder Mrs. D.Mandakini. Mrs.Arti. C.Bhimji has acquired the property vide Registered Sale Deed bearing doc no. 502 of 1966 dated 23-05-1966 and later executed a Registered General Power of Attorney bearing doc no.72 of 1980 dated 28-01-1980 in favour of Mrs.D.Mandakini.

It is informed to the general public that my client, has lost/ misplaced the original link documents of the property i.e Registered Sale Deed bearing Doc No. 502 of1966 in favour of Mrs.Arti.C.Bhimji dated 23-05-1966 and Registered General Power of Attorney bearing Doc No.72 of 1980 dated 28-01-1980 and in favour of Mrs.D.Mandakini and the same are not available in original with my client.

It is further informed that, any person who has foundor who finds the above mentioned Original Title Deeds, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person /(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 14 days from the date of publication of this notice with relevant documents in support of their claim.

Sd/- SRIRAM REGANI, Advocate
Flat No. # 307, MNK'S Vittal's Central Court ,
New Bhoiguda, Secunderabad-03

**IN THE COURT OF HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM X ADDL M.M:: AT:: ATHIVELLI.**
**O.S. No. 302 OF 2023**

Between:
**Smt. Varsha Saoundarya Manda** Rep by her GPA Smt Sasi Rani Manda ...Plaintiff/s
AND
**Sri Vijaya Reddy** and 35 others ...Defendants

To,
**1. B.Vijaya Reddy,** S/o Late B. Ranga Reddy, Aged: 72 years, Occ: Landlord R/o 1-11-254/1, Begumpet, Tukaramgate, Secunderabad.
**2. B. Visweshwar Reddy,** S/o Late B. Ranga Reddy, Aged 65 years, rep by GP.A holder M. M. Reddy, Bhel Enclave, Bowenpally.
**5. M/S MALLAREDDY EDUCATIONAL SOCIETY,** Society Regd. No. 1907/2004, Represented by its Secretary Sri. CH. Mahender Reddy S/o CH. Malla Reddy, Aged about 41 years, Occ: Business, R/o Plot No. 59, Jayanagar Colony, New Bowenpally, Secunderabad-11
**8. Pullagurla Pradeep Kumar,** S/o P.V. Narasimha Reddy, Aged about 36 years, Occ: Software Engineer, R/o Plot No. 3, Hanumanji Society, Chinnathokatta, New Bowenpally, Secundrabad-11.
**9. Smt. Chamakura Preeti,** W/o Ch. Badra Reddy, Aged about 35 years, Occ: Doctor, Plot No. 59, Jayanagar, New Bowenpally, Secundrabad-11
**14. Pullagurla Praveen Kumar,** S/o P.V. Narasimha Reddy, Aged about 36 years, Occ: Software Engineer, R/o Plot No. 3, Hanumanji Society, Chinnathokatta, New Bowenpally, Secundrabad-11.
**36. Sri V. LAXMAN,** S/o Late V.YADAGIRI, Aged about 63 years, Occupation :Business, Resident of, 6-6-215, NeelamBalaiah Compound, Kawadiguda, Secunderabad-Telengana.

Please take notice that the Plaintiff herein has filed the above suit for declaring the Plaintiff as the absolute owners and possessors of the Suit Schedule Property along with other reliefs.

Now the matter is posted on **03-10-2024** before the Hon'ble Court for your appearance in this court at 10.30 A.M in person or by pleader duly instructed. Failing which, the Suit will be decided in your absence in favour of Plaintiff on merits.

**(BY ORDER OF THE COURT)**
**M/s APPA REDDY MANDA, ADVOCATE,**
Flat No. G-3,Plot No. 2/1, Jayanagar, New Bowenpally, Secunderabad-500011
**Cell.No. 9440048045**